క్లుప్తంగా

మధుసూదన్‌రెడ్డి కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ



మధుసూదన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ

మునుగోడు : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన సీఎం సమీప బంధువు వెదిర మధుసూదన్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని మంగళవారం ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ పరామర్శించి మధసూదన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నేడు నల్లగొండకు మాజీమంత్రి కేటీఆర్ రాక

నల్లగొండ టూటౌన్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ బుధవారం నల్లగొండ పట్టణానికి రానున్నారు. నల్లగొండలోని ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరగనున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు జిల్లా శంకర్ వివాహానికి ఆయన మధ్యాహ్నం 12.30 గంటలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించనున్నట్లు పార్టీ నాయకులు వెల్లడించారు.

ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలి

మర్రిగూడ : ఆరోగ్యమిత్రలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యలు పరిష్కరించాలని గతంలో సమ్మె చేశామని, అయినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఇప్పటికైనా వైద్యారోగ్యశాఖ మంత్రి స్పందించి రాష్ట్రంలో ఆరోగ్య మిత్రలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. లేకుంటే విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు.

క్రీడాకారులకు స్నాక్స్ అందజేత



క్రీడాకారులకు స్నాక్స్ అందజేస్తున్న నాగరాజు

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో సినీహీరో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను మంగళవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న హాకీ శిక్షణ శిబిరంలోని క్రీడాకారులకు అల్పాహారం, స్వీట్స్‌ను ఆ సంఘం అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్ అందజేశారు. కార్యక్రమంలో హాకీ కోచ్ గంగాపురం రాము, బత్తుల వంశీ, దండంపల్లి భరత్, ఉయ్యాల మల్లేష్, ఆనగంటి నరేష్, సోయల్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి సుందరయ్య



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : తెలంగాణ సాయుధ పోరాటయోధుడు పుచ్చలపల్లి సుందరయ్య పీడిత ప్రజల ఆశాజ్యోతి అని సీపీఎం పట్టణ కమిటీ సభ్యుడు ఎండీ. సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో పార్టీ జెండాను ఆవిష్కరించి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తుమ్మల పద్మ, పరిపూర్ణచారి, నన్నూరి వెంకటరమణారెడ్డి, అనంతుల శంకరయ్య, రాము, సునిత, కృష్ణారెడ్డి, అవుట రవీందర్, గుండాల నరేష్, ఊట్కూరి మధుసూదన్‌రెడ్డి, అద్దంకి నరసింహ, జయశ్రీ, పద్మ, అంతమ్మ ఉన్నారు.

పోలీసులకు రివార్డులు



పోలీసులను అభినందిస్తున్న డీఎస్పీ

నకిరేకల్ : పట్టణంలోనీ వీటీకాలనీలో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు నాగులంచ లక్ష్మమ్మపై దొంగలు దాడి చేసి ఆమె మెడలోని బంగారు ఆభరణాలను దోపిడీ చేశారు. ఈ నేపథ్యంలో 24గంటల్లో ఆ ముఠాను పట్టుకున్న పట్టణ పోలీసులను డీఎస్పీ శివరాంరెడ్డి మంగళవారం స్థానికంగా అభినందించారు. నకిరేకల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ లచ్చిరెడ్డి, పోలీస్ కానిస్టేబళ్లు వై.వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాస్, వి.రమేష్, సునీల్, కె.రవి, నర్సింహ, ఫింగర్ ఫింట్స్ ఎస్ఐ శివ, హోంగార్డు నర్సింహారెడ్డిని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అభినందించి రివార్డులు అందజేసినట్లు డీఎస్పీ వెల్లడించారు.

లింక్‌రోడ్లకు మరమ్మతులెప్పుడో..

- కంకర తేలి గుంతలమయంగా మారిన మట్టిరోడ్లు
- ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



వర్షాకాలంలో కేతేపల్లి-చెర్కుపల్లి గ్రామాల మధ్య లింక్‌రోడ్డు దుస్థితి (ఫైల్)



కంకరతేలి అధ్వానంగా ఉన్న కేతేపల్లి-కొండకిందిగూడెం లింక్‌రోడ్డు

కేతేపల్లి : మండలంలోని వివిధ గ్రామాల మధ్య ఉన్న లింక్‌రోడ్లు మరమ్మతులకు నోచుకోక అధ్వానంగా తయారయ్యాయి. కనీసం మరమ్మతులు చేపట్టేందుకైనా పాలకులు చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి ఉన్న ప్రధాన రోడ్డు మార్గం ద్వారా రాకపోకలు సాగించే వారికన్నా లింక్ రోడ్లను వినియోగించే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. ఈ రోడ్డు మార్గం ద్వారా రైతులు పొలాలకు వెళ్లడానికి, కూలీల కొరత ఏర్పడినపుడు మరో గ్రామం నుంచి కూలీలను తీసుకురావడానికి, పండించిన ధాన్యాన్ని ఇంటికి తరలించడానికి ముఖ్యంగా ఈ లింక్‌రోడ్లు ఉపయోగపడతాయి. అయితే ఇంతగా ఉపయోగం ఉన్న అనుబంధ రోడ్ల అభివృద్ధికి పాలకులు ఇచ్చిన హామీలపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు.

మండలంలో ఇలా..

మండలంలో 16 గ్రామపంచాయతీలు, మరో ఆరు ఆవాస గ్రామాలు ఉన్నాయి. వాటిలో దాదాపు సగం గ్రామాల ప్రజలు ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వెళ్లేందుకు, నాలుగైదు గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి చేరుకోవడానికి అనుబంధ రోడ్లను వినియోగిస్తున్నారు. చెర్కుపల్లి-కేతేపల్లి మధ్య దూరం కేవలం 4కి.మీ మాత్రమే. ఈ రెండు గ్రామాల వ్యవసాయ భూములు కలిసే ఉంటాయి. ఈ రహదారి వెంట ప్రతిరోజు రెండు గ్రామాల రైతులు, గీత కార్మికులు, ప్రజలు వెళ్తుంటారు. రహదారి సరిగా లేకపోవడంతో చెర్కుపల్లి ప్రజలు మండల కేంద్రానికి చేరుకోవాలంటే చుట్టూ తిరిగి తుంగతుర్తి, ఉప్పలపహాడ్, చీకటిగూడెం గ్రామాల మీదుగా ప్రయాణించాల్సి వస్తుంది. కొర్లపహాడ్‌లోని ఆదర్శ పాఠశాలకు కొత్తపేట గ్రామం నుంచి నిత్యం దాదాపు 50 మంది విద్యార్థులు సైకిళ్లపై వెళ్తుంటారు. అయితే రెండు గ్రామాల మధ్యన మూడు కి.మీ మేర ఉన్న లింక్‌రోడ్డు మట్టిరోడ్డు కావడంతో వర్షాకాలంలో గుంతలు ఏర్పడి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా కొండకిందిగూడెం-కేతేపల్లి మధ్య దూరం 6కి.మీ, తుంగతుర్తి-కేతేపల్లి మధ్య దూరం 5కి.మీ, గుడివాడ నుంచి మూసీ కుడి ప్రధాన కాల్వ వరకు 2 కి.మీ. మాత్రమే ఉంటుంది. కానీ ఈ లింక్‌రోడ్లు బీటీకి నోచుకోకపోవడంతో గ్రామస్తులు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి చేరుకోవడానికి 10 కి.మీ నుంచి 15 కి.మీ దూ రం ప్రయాణించాల్సి వస్తుంది. ఇకనైనా అధి కారులు స్పందించి అనుబంధ రోడ్లను పూర్తిస్థాయిలో అ భివృద్ధి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నిధులు మట్టిపాలు..

గ్రామాల మధ్యన ఉన్న లింక్‌రోడ్ల మరమ్మతులకు స్థానిక ప్రజాప్రతినిధులు అడపాదడపా నిధులు ఖర్చు చేస్తున్నా అవి మట్టి పాలవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. మెటల్ రోడ్లతో పాటు మట్టి రోడ్లపై తాత్కాలికంగా ట్రాక్టర్లతో మట్టిని పోయిస్తున్నారు. వర్షాకాలంలో ఆయా రోడ్లు బురదగా మారి ప్రజలకు మరింత ఇబ్బందులను తెచ్చిపెడుతున్నాయి. శాశ్వతంగా పరిష్కారం చూపకపోవడంతో ప్రజాప్రతినిధులు ఖర్చు చేస్తున్న నిధులు మట్టి పాలవుతున్నాయని విమర్శలు వస్తున్నాయి.

బీటీరోడ్డుగా మార్చాలి



“ గుడివాడ నుంచి మూసీ కాల్వ వరకు గల దారిలో గుంతలు ఏర్పడి నడవడానికి సైతం ఇబ్బందిగా మారింది. వర్షాకాలంలో గుంతలలో నీరునిలిచి రోడ్డంతా బురదమయంగా మారుతుంది. రాత్రివేళ వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి వెంటనే బీటీ రోడ్డు నిర్మించాలి.

– కట్ట శ్రవణ్, మాజీ సర్పంచి, గుడివాడ

లింక్‌రోడ్లను పట్టించుకోవడం లేదు



“ గ్రామాలను కలిపే లింక్‌రోడ్లకు నామమాత్రంగా మరమ్మతులు చేస్తున్నారే తప్ప బీటీ రోడ్డుగా మార్చి సమస్యను పరిష్కరించడంలేదు. దశాబ్దాల క్రితం వేసి మెటల్ రోడ్లన్నీ ప్రస్తుతం కంకర తేలి గుంతలమయంగా మారాయి. లింక్‌రోడ్ల అభివృద్ధిపై పాలకులు హామీలు ఇస్తున్నారు తప్ప ఆచరణలో మాత్రం పట్టించకోవడం లేదు.

– ఆదిమళ్ల సుధీర్, కొండకిందిగూడెం

ఉపాధి పనులు పారదర్శకంగా జరిగేలా చూడాలి

- అడిషనల్ డీఆర్‌డీఓ కె.నవీన్‌కుమార్



ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

కేతేపల్లి : గ్రామాల్లో జరిగే ఉపాధిహామీ పనులు పారదర్శకంగా జరిగేలా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అడిషనల్ డీఆర్‌డీఓ కె.నవీన్‌కుమార్ ఆదేశించారు. మండలంలో ఉపాధిహామీ పథకం కింద 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు రూ.5.88కోట్లతో చేపట్టిన పనులపై మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో 14వ విడత సామాజిక తనిఖీ (ఓపెన్‌ఫోరం) నిర్వహించారు. ఈ సమావేశానికి రైతులు, కూలీలు హాజరుకాలేదు. కేవలం సామాజిక తనిఖీ బృందం సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది మాత్రమే పాల్గొనడంతో తూతూమంత్రంగా సాగింది. మండలంలో 16గ్రామాలు ఉండగా ఉదయం 11గంటలకు ప్రారంభమైన సమావేశాన్ని మధ్యాహ్నం రెండు గంటలకే ముగించారు. ఈ సమావేశానికి ప్రిసైడింగ్ అధికారిగా హాజరైన నవీన్‌కుమార్ మాట్లాడారు. ఉపాధిహామీ పనులు ఆడిటింగ్ జరిగే సమయంలో సంబంధిత రికార్డులను సిబ్బంది తనిఖీ బృందాలకు అందుబాటులో ఉంచాలన్నారు. మండలంలో ఉపాధిహామీ పనులపై 2018 నుంచి నిర్వహించిన సామాజిక తనిఖీల్లో గుర్తించిన 2వేల అభ్యంతరాలపై సిబ్బంది నేటికి సమాధానం ఇవ్వకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెల 23నుంచి చేపట్టనున్న స్పెషల్ డ్రైవ్‌లో పెండింగ్‌లో ఉన్న అన్ని అభ్యంతరాలపై సమాధానాలు ఇవ్వాలని సూచించారు. సమావేశంలో జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాలరావు, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఎంపీఓ నాగలక్ష్మి, పీఆర్ఏఈ సంపత్‌కుమార్, ఈజీఎస్ ఏపీఓ ఎస్.సురేందర్, ఎస్ఆర్పీ శ్రీకాంత్ పాల్గొన్నారు.

‘ఈ పాస్’ యంత్రాలను వినియోగించాలి

నకిరేకల్ : ఎరువుల డీలర్లు ఈ పాస్ యంత్రాల ద్వారా రైతులకు క్రయవిక్రయాలు జరపాలని నకిరేకల్ వ్యవసాయశాఖ డివిజన్ ఇన్‌చార్జ్ సహాయ సంచాలకుడు ఎండీ జానిమియా అన్నారు. మంగళవారం మండలంలోని చందుపట్ల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోరమండల్ కంపెనీ సౌజన్యంతో నకిరేకల్, కేతేపల్లి మండల రిటైల్ ఎరువుల డీలర్లకు నూతన ఈ పాస్ యంత్రాలను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. డీలర్లు ఎప్పటికప్పుడు ఈ పాస్ యంత్రాలతో రైతుల ఆధార్‌తో ఎరువులు విక్రయించి నమోదు చేయాలన్నారు. దీంతో ఎరువుల నిల్వలు పారదర్శకంగా రాష్ట్రానికి రావాల్సిన కోటా సకాలంలో అందుతాయన్నారు. కార్యక్రమంలో కేతేపల్లి మండల వ్యవసాయాధికారి బి.పురుషోత్తం, కోరమండల్ కంపనీ ప్రతినిధులు బి.సతీష్, నర్సిరెడ్డి, ఏఈఓలు నాగరాజు, మోహిన్, ఆత్మ బీటీఎం విక్రమ్, సందీప్, డీలర్లు పాల్గొన్నారు.



డీలర్లకు ఈ పాస్ యంత్రాలను పంపిణీ చేస్తున్న ఏడీఏ జానిమియా

మొక్కల పెంపకంపై దృష్టి సారించాలి

- డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి



సిబ్బందికి సూచనలు చేస్తున్న శేఖర్‌రెడ్డి

చండూరు : మొక్కల పెంపకంపై అధికారులు, సిబ్బంది దృష్టి సారించాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కస్తాల గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని ఆయన పరిశీలించి సిబ్బందికి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు హరితహారంలో భాగంగా మొక్కల పెంపకం, మొక్కలు నాటడంపై మార్గనిర్దేశం చేశారు. వచ్చే వర్షాకాల సీజన్‌లో ఒక్కో గ్రామానికి 6వేల మొక్కలు నాటించాలని టార్గెట్ విధించారు. ప్లాంటేషన్‌కు సంబంధించి పనులు గుర్తించి ఎస్టిమేషన్ తయారు చేసి, గుంతలు తీయాలని ఆదేశాలు జారీ చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి



నకిరేకల్ : ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల ప్రారంభంలో మాట్లాడుతున్న ఎంఈఓ నాగయ్య

నకిరేకల్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి మేకల నాగయ్య సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్జీటీ, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలకు స్థానిక జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ఐదు రోజుల పాటు నిర్వహించనున్న వృత్యాంతర శిక్షణా తరగతులను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో శిక్షణ రిసోర్స్‌పర్సన్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

మర్రిగూడ : ఉపాధ్యాయులకు ఐదురోజుల పాటు నిర్వహించే వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి హెచ్ఎం, ఉపాధ్యాయులకు నిర్వహించిన వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో ఆయన ఎంపీడీఓ జి.చినమునయ్యతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్లు ఐతరాజు నాగయ్య, ఉదావత్ లచ్చిరాం, శ్రీను, కరీం, బొలిశెట్టి శ్రీను, రజనీకాంత్, వెంకటేశ్వర్లు, స్వప్న, నాగేంద్రమ్మ, కరీం పాల్గొన్నారు.

డిజిటల్ కార్డుకు వివరాలు అందించాలి



మునుగోడు : రైతుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఏఈఓ నర్సింహ

మునుగోడు : ప్రభుత్వం అందించనున్న డిజిటల్ కార్డుకు అవసరమైన వివరాలను రైతులు తమకు అందించాలని ఏఈఓ ఎం.నర్సింహ కోరారు. మంగళవారం మండలంలోని జమస్థాన్‌పల్లి గ్రామంలో ఆయన రైతుల వద్ద నుంచి పలు ఆధారాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో రైతులకు 11 నంబర్లతో కూడిన డిజిల్ కార్డు అందిస్తుందని, అందుకు రైతులు తమ పట్టా పాస్‌పుస్తకంతో పాటు ఆధార్ కార్డులను తమకు అందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

వివరాలు నమోదు చేయించుకోవాలి

కేతేపల్లి : రైతులకు 11అంకెలతో కూడిన డిజిటల్ గుర్తింపు కార్డులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతుల నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ)ను చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.పురుషోత్తం తెలిపారు. మంగళవారం మండలంలోని భీమారం, కాసనగోడు గ్రామాలలో క్లస్టర్ ఏఈఓలు చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రతి రైతు వారి భూ యాజమాన్య పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, ఆధార్ నంబర్ లింకైన ఫోన్‌తో క్లస్టర్ పరిధిలోని ఏఈఓలను సంప్రదించి రైతు గుర్తింపు సంఖ్య కోసం ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ నమోదు చేసుకోవాలని సూచించారు. రైతుల విశిష్ట సంఖ్యకు..రాష్ట్రంలో అమలయ్యే రైతు భరోసా, రుణమాఫీ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓలు బాలరాజు, ఉమేష్, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో ఆత్మహత్యకు పాల్పడిన జిల్లా వర్షిత(17) విద్యార్థిని మృతదేహాన్ని మంగళవారం టీపీసీసీ నేత దైద రవీందర్ సందర్శించి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థిని కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చి రూ.10వేల ఆర్థిసాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు రంగారెడ్డి, కొత్తపల్లి సైదులు, పందిరి నాగయ్య ఉన్నారు.

కనగల్ : మండల కేంద్రానికి చెందిన రావుల ఉపేందర్ ఐదు సంవత్సరాల క్రితం రెండు కిడ్నీలు దెబ్బతిని అనారోగ్యం పాలయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న ఉపేందర్ స్నేహితులు మంగళవారం రూ.72,500 నగదును అతడికి అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఉపేందర్ వైద్యం కోసం రూ.20లక్షలు వరకు ఖర్చు చేశాడు.

తప్పిదాలు సరిచేయాలి

మర్రిగూడ : గతంలో రెవెన్యూ శాఖలో జరిగిన తప్పిదాలను సరిచేసి తమ భూమి తమకు ఇప్పించాలని కోరుతూ మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన రైతులు గొడ్డేటి పెద్దిరాములు, గొడ్డేటి శ్రీను మంగళవారం కలెక్టర్‌కు, చండూరు ఆర్డీఓ శ్రీదేవి, మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో సర్వే నం.562, 563లలో తమకు ఆరు ఎకరాల భూమి ఉన్నప్పటికీ గ్రామానికి చెందిన తొడేటి యాదయ్య పేరుపై 1.36ఎకరాల భూమికి పాస్‌బుక్ జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోని తమకు న్యాయం చేయాలని కోరారు.

వసతిగృహాన్ని పునఃప్రారంభించాలని వినతి

నాంపల్లి : మండల కేంద్రంలో 45సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఎస్సీ బాలికల వసతిగృహాన్ని అధికారుల తప్పుడు సర్వేలతో జిల్లా కేంద్రానికి తరలించారని, ఆ హాస్టల్‌ను తిరిగి మండల కేంద్రంలో పునఃప్రారంభించాలని అంబేద్కర్ యువ కేంద్రం జాతీయ అధ్యక్షుడు గాలేంక గురుపాదం మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే143 మండల అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

కేంద్రం లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి



రామగిరి (నల్లగొండ) : ఉపాధి కూలీలతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు



నల్లగొండ టౌన్ : ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

రామగిరి(నల్లగొండ) : కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రం తక్షణమే రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని సీఐటీయూ నల్లగొండ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం నలగొండ మండలంలోని అప్పాజీపేట గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో రైతులు, ఉపాధి కూలీలు, భవన నిర్మాణ కార్మికులు హమాలీ, ట్రాన్స్‌పోర్ట్, కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నరేంద్రమోదీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పోతేపాక వినోద్‌కుమార్, తంగెళ్ల మోహన్‌రెడ్డి, వి.నరసింహ, డి.వాసిరెడ్డి, లక్ష్మయ్య, వెంకన్న, స్వామి, భిక్షం, ఇందిర పాల్గొన్నారు.

తిప్పర్తి : కార్మికులను బానిసలు చేసే లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి బీమగాని గణేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు మంత్రాల మంగమ్మ, కంచర్ల జానయ్య, చంద్రయ్య, పార్వతమ్మ, సైదులు, కోటిరెడ్డి, ధనమ్మ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

కనగల్ : కార్మికులను బానిసలుగా చేసే లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ కానుగు లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం మండల నాయకులు నెలగొందరాసి లింగయ్య, బురకల నరసింహ, కారింగు భిక్షం, కట్ట స్వర్ణ, జీవనజ్యోతి, సైదమ్మ, కట్ట శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, భిక్షం పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలి

నల్లగొండ టౌన్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని, కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భగా పట్టణంలో మంగళవారం సుభాష్ విగ్రహం వద్ద నల్లజెండాలతో నిరసన తెలిపి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అవుట రవీందర్, అద్దంకి నరసింహ, సైదాచారి, గంజి నాగరాజు, కత్తుల యాదయ్య, కొత్త రాజు, ప్రభుచారి, యాదగిరిరెడ్డి, చంద్రశేఖర్, వజ్జ పరమేష్, కొత్త నాగయ్య, ఆంజనేయులు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

చిట్యాల : కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం నల్లబ్యాడ్జీలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు అర్రూరి శ్రీను, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జడల నర్సింహ, బాకి అండాలు, రుద్రవరం నర్సింహ, దుర్గేష్, వరమ్మ, రైస్ మిల్స్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏళ్ల మారయ్య, తిరుపతి, కల్లూరి నారాయణరెడ్డి, నాగయ్య, బాబురావు, యాదయ్య, స్వామి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

మునుగోడు : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పూర్తిగా కార్మికుల, రైతుల పట్ల పక్షపాత వైఖరి ప్రదర్శిస్తూ సంక్షేమాని విస్మరిస్తుందని, దానిని తిప్పికొట్టేందుకు ప్రతిఒక్కరూ ఏకం కావాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బండా శ్రీశైలం, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, నాయకులు మిర్యాల భరత్ కుమార్, వేముల లింగస్వామి, లింగయ్య, వేముల విజయ్, ఎర్ర అరుణ, రాజు, పెద్దమ్మ, యాదమ్మ, దుర్గయ్య, పావని తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయూ నాయకులు నల్లరిబ్బన్‌లు ధరించి నిరసన తెలిపారు. అనంతరం కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పెంజర్ల సైదులు మాట్లాడారు. నిరసనలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తరాల బలరాములు, సీఐటీయూ మండల కన్వీనర్ పొటిచేటి సులోచన, పొడిచేటి లింగయ్య, సలీం, లక్ష్మీనారాయణ, ముసుకు రవీందర్, ఆశావర్కర్‌లు చెరుకు జానకి, ధనలక్ష్మి, అంతటి సంతోష, పద్మావతి, శ్రీను, శంకర్ తదితరులు ఉన్నారు.

లేబర్‌కోడ్‌ను రద్దు చేయాలి

నాంపల్లి : కార్మికులకు ప్రమాదకరంగా ఉన్న లేబర్ కోడ్‌ను ప్రభుత్వం వెంటనే రద్దు చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయూ కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్మికులు కవిత, లలిత, సునీత, విజయలక్ష్మి, సైదమ్మ, మరయమ్మ, ఎల్లమ్మ, తదితరులు ఉన్నారు.



మునుగోడు : నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు



కట్టంగూర్ : నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

‘మ్యాథ్స్ ఫర్ ఆల్’ గణిత పుస్తకం ఆవిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీపాల్‌రెడ్డి

నల్లగొండ : ప్రతి విద్యార్థికి అర్థమయ్యే విధంగా గణితాన్ని సులభతరంగా అర్థం చేసుకునే విధంగా గణిత పుస్తకాన్ని రూపొందించారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని పీఆర్‌టీయూ భవన్‌లో గణిత అధ్యాపకుడు చెరుకు నాగరాజుగౌడ్ రచించిన ‘మ్యాథ్స్ ఫర్ ఆల్’గణిత పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 1వ నుంచి 10వతరగతి వరకు చదువుతున్న విద్యార్థులు సులభంగా గణిత ప్రక్రియలు, భావనలు, సూత్రాలను నేర్చుకుని అన్వయించే విధంగా పుస్తకాన్ని రచించిన నాగరాజుగౌడ్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో తరాల జగదీష్, గుండు లక్ష్మణ్, పులగం దామోదర్‌రెడ్డి, సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సయ్యద్ సలీమ్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీలపై వేధింపులు మానుకోవాలి

మునుగోడు : గ్రామాల్లోని ఆర్ఎంపీ వైద్యులపై ప్రభుత్వం చేస్తున్న దాడులు, వేధింపులు వెంటనే మానుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోల్గూరి నర్సింహ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆర్ఎంపీ వైద్యులు లేకుంటే గ్రామాల్లోని నిరుపేదలకు వైద్యం అందకుండా పోతుందన్నారు. రెండు, మూడు గ్రామాల్లో ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నప్పటికీ ఆ వైద్యులు అందుబాటులో ఉండడంలేదన్నారు. ప్రభుత్వం దానిని గుర్తించి ఆర్ఎంపీలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఆ వైద్యులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి చాపల శ్రీను, ఆర్ఎంపీల సంఘం మండల అధ్యక్షుడు నలపరాజు వెంకన్న, దయాకరాచారి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరిపారి వెంకటేశ్వర్లు, సీపీఐ కౌన్సిల్ సభ్యులు బి.లాలు, దుబ్బ వెంకన్న, ఎండీ జాని తదితరులు పాల్గొన్నారు.

రేణుకాఎల్లమ్మకు నాగపడగ

- బహూకరించిన బుర్రి శ్రీనివాస్‌రెడ్డి



ఆలయ అర్చకులకు నాగపడగ అందజేస్తున్న బుర్రి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు

కనగల్ : మండలంలోని దర్వేశిపురం రేణుకఎల్లమ్మ అమ్మవారి ఆలయానికి మంగళవారం నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి దంపతులు నాగపడగ బహూకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి సన్మానించారు. కార్యక్రమంలో అర్చకులు చిలకమర్రి శ్రావణకుమారాచార్యులు, గాదె ఉమామహేశ్వరరావు, పణికుమార్, జూనియర్ అసిస్టెంట్ కూసం ఉపేందర్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.